# చాదస్తపు మనిషి

**వై.వి. సాంబశివరావు**

"ఇప్పుడే బయటికెళ్లారు సార్! మీరొస్తే కూర్చోమని చెప్పమన్నారు" లోపలికడుగు పెట్టగానే చెప్పాడు కానిస్టేబుల్.

విసుక్కుంటూ కూర్చున్నాను. ఈ రెండ్రోజుల్లోనూ ఎస్. ఐ. కోసం నేను రావడం మూడో సారి. ఆయన ఉండకపోవడమూ మూడోసారే. వృత్తిరీత్యా స్టేషన్‌కి దాదాపు రోజూ వస్తూ ఉండటం, ఎస్. ఐ. ఉన్నా లేకపోయినా నాకు పనికొచ్చే 'న్యూస్' ఏమైనా ఉంటే తీసుకుని వెళ్ళిపోవడమూ జరుగుతుంటుంది. కానీ ప్రస్తుతం ఆయనతో నాకు పర్సనల్‌గా కొంచెం పని ఉంది.

తప్పనిసరై కూర్చున్నాను గాని నా మనసంతా బయటే ఉంది. టైమ్ ఎనిమిది దాటుతోంది. ఈ పాటికి పోస్టాఫీసు తెరిచేఉంటారు ఎస్. ఐ. వస్తే ఆ పనేదో చూసుకుని వెంటనే పోస్టాఫీసుకెళ్ళి రాత్రంతా కూర్చుని తయారు చేసిన రిపోర్టు పంపించాలి. జర్నలిస్టుగా నా కెరీర్‌లో నిన్నరాత్రి తటస్థపడిందో క్లిష్టమైన అనుభవం. దాన్ని రిపోర్టుగా తయారు చేశాను.

'ఎంత సేపట్లో వస్తానన్నారు?' ఆలస్యం భరించలేక అడిగేశాను కానిస్టేబుల్‌ని. సమాధానం చెప్పడానికి అతనక్కడ ఉంటేగా!

ఎప్పుడు బయట కెళ్లాడోగానీ సుఖంగా రోడ్డు వారగా నుంచుని వచ్చే పోయేవారిని గుచ్చి గుచ్చి చూస్తున్నాడు. ఆడవాళ్లు స్టేషన్‌దగ్గరి కొచ్చేసరికి కొంగు మరింత నిండుగా కప్పుకుని కానిస్టేబుల్ కోర చూపుల్నుంచీ దూరంగా తొలగి పోతున్నారు

ఎందుకో నిన్నటి వ్యక్తిని చూడాలనిపించింది. లేచి స్టేషన్ లోపలికెళ్లాను సెల్ లోపల ఓ మూలగా ఏదో గుడ్డ కప్పిఉంది. తలుపు తీసే ఉండటం చేత లోపలికెళ్ళి గుడ్డ తొలగించి చూశాను. అంతే... హై వోల్టేజి ప్లగ్‌లో వేలు పెట్టినట్లనిపించింది. తలలో ఏవో జెట్ ప్రొఫెల్లర్స్ తిరుగుతున్నట్లనిపించింది కళ్ళు బైర్లు కమ్ముతున్నాయి. కాళ్లు తడబడుతున్నాయి. అతి కష్టంమీద శరీరాన్ని అదుపులో పెట్టుకుని వచ్చి యథాస్థానంలో కూర్చున్నాను. వృత్తిరీత్యా గతంలో ఒడలు జలదరించే దృశ్యాలెన్నో చూశాను. కానీ... ఇప్పుడు మాత్రం తట్టుకోలేక పోతున్నాను. పుండుమీద వాలే ఈగల్లా ఆలోచనలు ముసిరాయి ఆ పరిస్థితిలో కూడా వదిలి పెట్టకుండా. మెకానికల్‌గా నిన్న రాత్రి జరిగిన సంఘటనలు కళ్ళముందు కదిలాయి.

నిన్న రాత్రి ఎస్ ఐ. కోసం వస్తే ఆయన లేడు. కాస్సేపు చూద్దాంలెమ్మని కూర్చున్నాను. ఎంత సేపు కూర్చున్నా ఆయన రాలేదు. కానిస్టేబులేమో బయట ఎవరో లైట్ లేదని పట్టుకోబడ్డ సైకిల్ వాలాతో వారకాంతలా బేరమాడుతున్నాడు. బేరం కుదరక అసలు లైటు లేకుండా వెళ్ళడం ఎంత నేరమో నోరు చేసుకుని వివరించుతున్నాడు

ఆ గొడవ వినలేక యథాలాపంగా స్టేషన్ వెనుక వైపుకి వెళ్ళాను. ఎప్పుడూ వచ్చే ప్రదేశమే కాబట్టి అక్కడ నాకు తెలియందేమీలేదు. సెల్ లాక్ చేసి ఉంది. లోపల 25, 30 సంవత్సరాల మధ్య వయసుండే ఓ యువకుడు ఓ మూలగా కూర్చుని ఉన్నాడు.

ఎందుకో అతన్ని చూడగానే మాట్లాడాలనిపించింది ఒక్కోసారి ఇలాటి వాళ్ళనుంచే మంచి విషయాలొస్తాయని జర్నలిస్టుగా అనుభవం నాకు నేర్పిన పాఠం. అదీగాక ప్రస్తుతం చేసే పనేమీ లేదుకదా, ఆ ఊహతోనే అతన్ని కదిలించాను

"ఎక్స్‌క్యూజ్ మీ!" అనేసరికి ఇటు తిరిగాడు. లోతుగా ఎఱ్ఱగా ఉన్న ఆ కళ్ళల్లో ఏమిటన్నట్లు ప్రశ్న.

"మీకభ్యంతరం లేకపోతే మీతో కొంచెం మాట్లాడుతాను" రిక్వెస్టు చేశాను.

వింతగా నవ్వాడతను. లేచి దగ్గరగా వచ్చి నిలబడ్డాడు. అప్పుడు గమనించాను ఒక నేరస్థుడిలో సామాన్యంగా కనిపించని నిర్భయం, నిశ్చలత కనిపించాయతని ముఖంలో. 'నీకంటే ఎక్కువే చదివాన్నీ ప్రపంచాన్ని కావాలంటే ప్రశ్నించుకో' అన్న ధీమా కనబడిందా లోతైన కళ్ళలో. సెల్ లోపల అతను, బయట నేను నిలబడి ఉన్నాం దగ్గర దగ్గరగా.


"మీరు ఎందుకు అరెస్టు చేయబడ్డారు? సూటిగా అడిగాను.

"వ్యభిచార నేరం కింద. ఏం అలా చూస్తున్నారు? ఏదో పెద్ద తప్పుచేసినట్లుగా! ఎందుకిలా ఆత్మవంచన చేసుకుంటారు? అసలు వ్యభిచార గృహాల్లో కిరాయిలేని మొదటి బేరగాళ్ళు మీ పోలీసులే కదా! అగడ్డి చాలక ఈ మధ్య నడిరోడ్డుమీద కూడా" అని ఇంకేదో ఆవేశంగా విరుచుకు పడబోతున్న అతని మాటలకడ్డుపడి చెప్పాను నవ్వుతూ 'నేను పోలీసుద్యోగిని కాదులెండి' అని.

'ఓ సారీ! మఫ్టీలో ఉన్న పోలీసేమో అనుకున్నాను' నొచ్చుకున్నాడతను.

'ఫర్వాలేదు దాన్దేముందిలెండి. మీ అభిప్రాయం మీరు చెప్పారు. అది సరేగానీ నాకొక చిన్న అనుమానం. సామాన్యంగా ఇలాటి అరె

**ఎస్.ఐ.తో పని వుందని రోజూ వస్తూనే ఉన్నాను కానీ అసలు విషయాన్నే మరిచిపోయాను. మా బావ మరిదికి జాబ్ పెర్మనెంట్ అవుతోంది. జాబ్ పెర్మనెంట్ చేసేప్పుడు పోలీస్ ఎంక్వయిరీ జరుగుతుంది.**



స్టులు ఒంటరిగా ఉండవుకదా!' మనస్సులో పీకుతున్న సందేహాన్ని బయటపెట్టాను.

అతని ముఖంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఇందాక ఆవేశం, ఆగ్రహం కనిపించిన అతని వదనంలో ఇప్పుడు ప్రసన్నత చోటు చేసుకుంది.

'మీ అనుమానం నిజమే. నేను అరెస్టు అవ్వడానికి అసలు కారణం అదికాదు. మూడురోజుల క్రిందట మెయిన్‌రోడ్‌లో రెండవ ఆట సినిమా చూసి వస్తున్న ఓ యువతి సామూహిక మానభంగం చేయబడి మరణించిన సంగతి మీరు వినే ఉంటారు.

'అవును ఆ పనిలో పోలీసుల హస్తం ఉందని పుకారుకూడా వచ్చింది మర్నాడు దాన్ని ఖండిస్తూ ఎస్ ఐ గారు ఓ స్టేట్‌మెంట్ ఇచ్చారుకదా!' అన్నాను నేను.

'హు! ఎందుకివ్వరు? మరి తప్పతాగి ఒళ్లు మరచిన ఆ పశువుల్లో ఆయనకూడా ఉన్నప్పుడు' అని కొంచెం ఆగాడతను. ఆ మాట చెప్తున్నప్పుడు ఆవేశంతో అతని ముక్కుపుటాలు అదురుతుండటం గమనించాను నేను.

తిరిగి చెప్పాడతను 'ఆ సమయంలో అటుగా వస్తున్న నేను ఆ సంఘటన యాదృచ్ఛికంగా చూడటం జరిగింది దాంతో వెంటనే నన్ను నిర్బంధించి వ్యభిచార నేరం క్రింద లాకప్‌లో పెట్టారు. కొంత కాలంపాటు ఈ టౌన్కే లేకుండా పోకపోతే నా అంతు చూస్తామన్నారు నేచూసిన

సంగతి ఎవరికైనా చెప్తే ప్రాణాలతో ఉండవన్నారు. ఏ నేరం చెయ్యనప్పుడు భయపడే తత్వం కాదునాది. అదే చెప్పాను. ఏంచేస్తారో చేస్కోమన్నాను, అదీ సంగతి ఒక్కొక్క మాటే మెల్లగా చెప్తూ ముగించాడతను.

అంతా విన్న నేను అవాక్కయ్యాను. అతని ప్రతి మాటలోనూ 'ఇదీ మన సమాజం', అని ఎత్తిపొడచినట్లు నాకనిపించింది. 'ఇన్ని ప్రశ్నలడిగావు కదా! ఏం చేస్తావో చెప్పు' అంటున్నట్లనిపించింది.

'అవునూ! నన్నిన్ని ప్రశ్నలడిగారు ఇంతకీ మీరెవరు?' ప్రశ్నించాడతను

'నేనొక జర్నలిస్టుని. ఓ దినపత్రిక్కి ఈ ఊరి రిపోర్టర్ని' చెప్పాను

"ఓ చెప్పారు కాదేం? ఈ మధ్య మీ పత్రికల వాళ్ళు హత్యలు, దోపిడీలు, మారణ కాండలు, మానభంగాలు చేసిన హంతకుల్నీ, బందిపోట్లనీ, దోపిడి దారుల్నీ చక్కగా ఇంటర్వ్యూచేసి వాళ్ళ పుట్టుపూర్వోత్తరాలు, నిర్వహించిన ఘనకార్యాలూ ఫొటోలతోసహా అందంగా బాక్సుకట్టి మరీ వేస్తున్నారుకదా! బహుశా నా క్వాలిఫికేషన్ మీకు చాల నిరాశ కలిగించి ఉంటుందనుకుంటాను. శలవు' అని దూరంగా వెళ్ళిపోయాడతను

'అక్షర సత్యాలైన అతని మాటలు విని మరొక్కసారి అవాక్కయ్యాను. తర్వాత నేను ఇంటికెళ్ళిపోయి అతనలా అన్నందుకైనా అతని వివరాలన్నీ రాత్రికి రాత్రే వ్రాసి ప్రెస్‌కి పంపుదామని రిపోర్టు తయారుచేశాను.

తీరా... తెల్లారి వచ్చాక చూసిన ఈ దృశ్యం నేనింకాభరించలేక పోతున్నాను. ముఖం అంతా కమిలిపోయి ముక్కూ ముఖం ఏకమైపోయి, ఒళ్ళంతా ఎక్కడికక్కడ కుదుములు గట్టి, బొబ్బలు తేలి, రక్తం చిమ్మిన ఆ జీవంలేని శరీరం రాత్రి నాతో మాట్లాడిన ఆ యువకుడిదే అని ఊహించనే లేకపోతున్నాను నేను. ఆలోచిస్తుంటే మెదడు వశంతప్పి మొద్దు బారి పోతోంది...

* * *

మోటారు సైకిల్ శబ్దంతో ఆలోచనల్లోంచి బయటపడ్డాను. ఎస్ ఐ. తో పాటు గవర్నమెంటు ఫిజీషియన్ కూడా దిగాడు. ఎస్. ఐ. లోపలికొస్తూనే నన్ను చూశాడు. 'హల్లో సార్? కాస్త ఆగండి పనయిపోతుంది' నన్ను పలకరించి ఇద్దరూ లోపలికెళ్ళి ఏదో మాట్లాడుకుంటున్నారు.

లోపల్నుంచీ చిన్నగా వినిపిస్తున్నాయి వాళ్ళ మాటలు.

**అభిప్రాయం**

"స్త్రీల ఆస్తి హక్కుపై మీ అభిప్రాయం ఏమిటి?" అడిగింది వనజ.

"అల్లుళ్ళు అదృష్టవంతులు" అంది నీరజ.

—కె. లక్ష్మణ్‌ప్రసాద్ (ఆదోని)

'మరీ ఎక్కువగా కొట్టినట్టున్నావు. ఇదిగో ఈ దెబ్బ చూశావా? ఇక్కడ తగిలింది. అంతే మరి ప్రాణం పోయింది' డాక్టరు గొంతు.

'అనుకున్నాన్లే' నిర్లక్ష్యంగా ఎస్. ఐ.

"యూ సిల్లీ! మొత్తానికి పోలీసువనిపించావు"

"హ్హ! హ్హ! హ్హ!" నవ్వులు.

"సరే! హార్ట్ ఎటాక్‌వల్ల చనిపోయాడని సర్టిఫై చేస్తున్నాను. దగ్గరుండి దహనం చేయించెయ్. లేకపోతే తర్వాత నీతోపాటు నాక్కూడా తగులుకుంటుంది. నేనిక వెళ్తాను సాయంత్రం క్లబ్‌కి వస్తావుకదా!" వినిపించింది డాక్టరు గొంతు.

వాళ్ళిద్దరూ నరరూప రాక్షసుల్లా అనిపించసాగారు నాకు.

డాక్టర్ని సాగనంపి వచ్చాడు ఎస్. ఐ. 'ఆ! ఏంటి సార్ కబుర్లు? ఈ మధ్య నాకోసం రెండు మూడు సార్లు వచ్చారట కదా! రాత్రి వచ్చి ఓ గంటన్నర కూర్చున్నారట కదా!' చివరిల్లో



అదో రకంగా ధ్వనించిందతని కంఠం.

టేబిల్ మీది పేపర్ వెయిట్‌ని చేతిలోకి తీసుకుని తదేకంగా పరిశీలిస్తూ అన్నాడు. 'రాత్రి వచ్చి ఏం చేశారు? ఆ సెల్‌లో వున్నతను ఏమైనా కబుర్లు చెప్పాడా?' అని నాకేసి ఓసారి చూశాడు.

రాత్రి నేను సెల్ పైపుకి వెళ్ళినట్లు కానిస్టేబుల్ చెప్పి ఉంటాడని గ్రహించడానికెంతో సేపు పట్టలేదు నాకు.

"సర్లెండి అవన్నీ ఇప్పుడెందుగ్గానీ, ఇంతకీ మీ రొచ్చింద మా బావమరిది కేసు గురించేగదా! అతనికేదో సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగం వచ్చిందట కదా!"

ఉలిక్కిపడ్డాన్నేను. ఎస్. ఐ.తో పని ఉందని రోజూ వస్తూనే ఉన్నాను కానీ బొత్తిగా అసలు విషయాన్నే మరిచిపోయాను. మా బావమరిదికి జాబ్ పెర్మనెంటు అవుతోంది. సామాన్యంగా గవర్నమెంటు జాబ్ పెర్మనెంటు చేసేప్పుడు ఆ అభ్యర్థి ఊరికి దగ్గర్లో ఉన్న పోలీసు స్టేషన్నుంచీ ఆ వ్యక్తి మీద ఎలాటి కేసులు, రిమార్కులు లేవని సర్టిఫికెట్ ఒకటి కావాల్సుంటుంది. కాకపోతే ఈ మధ్య మా వాడు నా స్కూటర్ వేసుకెళుతూ ఓ చిన్న ఏక్సిడెంటు చేశాడు. దానికి సంబంధించే ఈయన దగ్గరికిన్నిసార్లు రావటం.

నా ఆలోచనలన్నీ పసిగట్టినట్టున్నాడు ఎస్. ఐ. 'ఆ ఏక్సిడెంటు కేసుతో చాల గొడవగా ఉంది. అవతలి పార్టీ వాళ్ళకి ఓ కాలు విరిగిందట వాళ్ళు పాతిక వేలకి డామేజి కేసు వేస్తామంటున్నారు. కేసు ప్రూవ్ అయితే డామేజితో పాటు జైలుశిక్ష కూడా పడవచ్చు' ఒక్కొక్క మాటే వత్తి పలుకుతూ చెప్పాడు.

నేను నిశ్చేష్టుడినయ్యాను అతని కల్పనా చాతుర్యానికి నిజానికి ఏక్సిడెంటు చాల చిన్నదే. పైగా అవతలి వాళ్ళదే తప్పు ఆలాటిది ఎలా మార్చేస్తున్నాడు? చార్జిషీటు అంతా అతని చేతుల్లో ఉన్నపుడు తప్పుడు సాక్ష్యాలు సృష్టించి అవే నిజం చేయగలడు కూడా. బహుశా దీన్నడ్డు పెట్టుకుని నేను రాత్రి చూసిన విషయం బయటికి పొక్కకుండా చేద్దామని అతని ప్రయత్నం కాబోలు. ఆ ఆలోచన వచ్చేసరికి నాలో ఎందుకో అప్రయత్నంగా కొంచెం భయం వేసింది.

నా భయం అతను పసిగట్టేశాడనుకుంటాను. "భయపడకండి. మీ బావమరిది విషయం అంతా నేను చూసుకుంటాను. ముందు మీరు మాత్రం సెల్‌లో ఉన్న వ్యక్తి గురించి మీకు తెల్సిందంతా మర్చిపోండి చాలు. అసలు ఆ మాత్రం ఒకళ్ళకొకళ్ళు ఉపయోగపడకపోతే ఇంకెందుకండీ పనం..." అని ఇంకేదేదో చెప్తున్నాడు.

బయటినుంచి వీచిన గాలికి కాబోలు ఆ సమయంలో ఎదురుగా ఉన్న గోడకు తగిలించిన కేలండర్ అటూ ఇటూ ఊగింది ఆ శబ్దానికి నా దృష్టి అటువైపు మళ్ళింది. అందులో కళ్ళజోడు, క్రిరు చెప్పులు, బోసినోరు, చేతికర్ర, కొల్లాయి గుడ్డతో ఉన్న ఒకాయన నన్ను చూసి నవ్వినట్లనిపించింది.

నాలో చలనం వచ్చింది. వెంటనే లేచి చరచరా బయటికి నడిచి వచ్చేశాను.

* * *

"తర్వాతేం చేశారు?" ఉత్కంఠగా కంగారుగా అడిగారు మా శ్రీమతి, బావమరిదీ- ఇద్దరూను. స్టేషన్‌కి వెళ్ళాక అక్కడ జరిగిందంతా చెప్తున్నాను నేను వాళ్ళకి.

"ఏముంది ఎస్.ఐ. మాటలు ఇంకేం వినిపించుకోకుండా వెంటనే స్టేషన్‌లోంచి బయటికొచ్చేశాను. సరాసరి పోస్టాఫీసుకెళ్ళి రాత్రి తయారుచేసిన రిపోర్టుతోపాటు తెల్లవారి నేను చూచినప్పుడు అతను చనిపోయి ఉన్న విషయం అంతా రాసేసి ప్రెస్‌కి పంపించి వస్తున్నాను"

